
"నాన్న ఫోటో ఎక్కడా కనిపించ ట్లేదే!"

"అమ్మ ఆరోగ్యం గూర్చి విని చూడడానికి వచ్చినవాడివి! అమ్మ రెండు కాళ్లమీద నిల బడి కనిపించే సరికి నాన్నని గుర్తు చేసు కుంటున్నావన్న మాట".

"నాన్నే వుండుంటే నీ ఆరోగ్యం బాగోలే దన్న సంగతి నాకు, శాంతికీ రెండు వారాల తరువాత కాకుండా వెంటనే తెలిసేది కదా!"



# స్ప్లిట్ ఎన్నార్ ఇండియన్

తాడికొండ కె. శివకుమార శర్మ

"తెలిసి ఏం చేసేవాళ్లురా? నేనేమో వాషింగ్టన్లో, నువ్వేమో చికాగోలో, అదేమో శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న ఫళాన కారెక్కి డ్రైవ్ చేసి రాగల దూరాలా? మీ నాన్న వుండుంటే రోజుకో సారి ఫోన్ చేసి కనుక్కునే వాళ్లు అంతే. క్రితం ఏడాది నేను ఇండియాలో వున్నప్పుడు నేను హాస్పిటల్ పాలైతే ఏం చేసే వాళ్ళు?"

"అప్పుడైతే మామయ్య నీ పక్కనున్నాడన్న ధైర్యం మాకుండేది".

"ధైర్యం కావాల్సింది పేషంటుకి రా. చుట్టుపక్కల వాళ్ళకి గాదు".

"అది కాదు మామ్. మేం వద్దంటున్నా వినకుండా ఇండియాలో వుంటా నని వెళ్ళావ్ ఇక్కడే మిగిలి వుందని చెప్పి. తిరిగి వస్తున్నావని సంతోషపడితే ఇప్పుడు నాకుగానీ శాంతికి గానీ దగ్గర్లో లేవు".

"మీరుండే ప్రదేశాలు నాకు కొత్త గదురా. ముప్ఫై ఏళ్ల క్రితం ఈ దేశానికి వచ్చినప్పుడు మీ నాన్నతో కలిసి వూళ్ళు మారినా, ప్రతి చోటా మా లాంటి ఇండియ న్సనీ, తెలుగు వాళ్ళనీ కలిసి పరిచయాలు పెంచుకున్నాం ఇప్పుడా ఓపిక లేదురా. ఇక్కడైతే తెలిసిన వాళ్ళింకా వున్నారు. పరిసరాలు కూడా బాగా పరిచయం".

"రవి దగ్గరకు వాళ్ళ పేరెంట్స్ మూవ్ అయ్యారు. నువ్వే ఇక్కణ్ణించీ కదల నంటావ్".

"కదలను అనేట్లయితే ఏడాది పాటు ఇండియాలో ఎట్లా గడిపే దాన్నిరా? ఎప్పుడో మీ నాన్నని పోరిపోరి మీ మామయ్య ఇంటి దగ్గరే ఒక ఫ్లాట్ కొని పించాను. అన్నయ్య పక్కనుంటాడు గదాని వెడితే వాడేమో రిటైరయ్యి వాడి కొడుకు దగ్గరకు వెళ్ళిపోయాడు. నా అన్నవాళ్ళు పక్కన లేకపోతే అనకాపల్లి అయితేనేం అమెరికా అయితేనేం అని అనుకుని వెనక్కు వచ్చా. ఇదుగో ఈ కాఫీ తాగుతూ మాట్లాడుతూండు. నీ కిష్టమైన పకోడీలు చేస్తా. ఆ ఎండ్ టేబుల్ క్రింద ఫోటో ఆల్బమ్ వుంది చూడు. అందులో నువ్వడిగిన ఫోటోలు కనిపిస్తాయి".

''నాన్న పోయి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోందంటే నమ్మ బుద్ధి కావట్లేదు''.

శాంతి పెళ్ళి గ్రూప్ ఫోటోలో నా మొహం చూసి ''ఇప్పుడు నన్ను చూడు. నా వయసు అరవై లోపే నంటే ఎవరూ నమ్మరు. ఈ మూడేళ్ళూ నాకు పదేళ్ల ముసలి తనాన్ని తెచ్చిపెట్టాయి''.

''ఇప్పుడు నీకు వుద్యోగం అంటున్నట్టున్నావ్ గానీ క్రిస్టినాతో సంప్రదించినట్టు లేదు''.

''క్రిస్టీనా నీకు దాదాపు ఎనిమిదేళ్ళనించీ మాకు పెళ్లికాక ముందు నించీ తెలుసు మామ్. తనేమీ అనుకోదు. వుయ్ హావ్ ఆల్రెడీ డిస్కస్డ్ ఇట్''.

''అయినా అవసరం స్వతంత్రేచ్చురా. పెళ్లవ్వ గానే మీ నాన్నతో అమెరికా వచ్చిపడ్డాను. నాకు అత్తగారి ఆరడి లేదు. క్రిస్టీనాని కూడా అలాగే గడపనీ. మీ ఇంట్లోనో లేక శాంతి ఇంట్లోనో నేనుంటే ఈ అమ్మ నడిచి తిరగ గలిగినప్పుడు బాత్రూములు క్లీన్ చెయ్యలేదనీ, టైంకి వండి పెట్టలేదనీ విసుక్కునే అవకాశాలొస్తయ్''.

''నువ్వు కాలేజీకని ఇంట్లోంచి వెళ్లిన తరువాత నన్నెంత తరచుగా చూశావురా? థాంక్స్‌గివింగ్ కనీ, క్రిస్మస్ సెలవులకనీ డార్మ్ క్లోజ్ చేసినప్పుడు మాత్రం ఇంటికి వచ్చావ్. సమ్మర్ లోనేమో ఇంటర్నషిప్‌లనీ, ప్రాజెక్టులనీ వేరే వూళ్ళకెళ్ళావ్. ఇప్పుడు కూడా అట్లాగే నాల్నెల్లకోసారి వచ్చి చూసి వెడుతూండండి. లేకపోతే టిక్కెట్ పంపించండి, వస్తా''.

''నాన్న కూడా పక్కన లేకుండా ఒంటరిగా ఎలా వుంటావమ్మా?''

''ఒంటరితనం భరించడం కష్టమేగానీ, అది ఈ దేశానికి వచ్చినప్పటినించే అలవాటయ్యిందిరా. మీరు పుట్టక ముందు మీ నాన్న వర్క్‌కి వెళ్ళిన దగ్గర్నుంచీ తిరిగి వచ్చేదాకా ఒంటరి తనమే. మీనాన్న బిజినెస్ ట్రిప్పులకి వెళ్ళినప్పుడు అది ఇంకా ఎక్కువ. మీరు కాలేజీలకి వెళ్ళడం మొదలైన తరువాత మళ్ళీ మీరు పుట్టక ముందరి పరిస్థితే. ఒంటరి తనం అసలు తెలియనిది ఎప్పుడో తెలుసా? నువ్వు పుట్టిన దగ్గర్నుంచీ శాంతిని ప్రి-స్కూల్‌కి పంపించే దాకా. మళ్ళా ఇప్పుడు. ఒకప్పుడు ఒంటరి తనాన్నిచ్చిన పది గంటల్లో ఎంత మందికి సహాయం చెయ్యగలుగుతున్నానో తెలుసా? ఆ టైంలో ఇప్పుడు ఒంటరి తనం అసలు తెలియట్లేదు''.

''మరి సాటర్‌డేస్ అండ్ సన్‌డేస్?''

''మీరు పుట్టినప్పుడు ఇక్కడ ఒక్క హిందూ టెంపుల్ కూడా లేదు. ఇప్పుడు కనీసం అరడజను. వీటిల్లో వాలంటీర్ వర్క్ చెయ్యడానికి ఆ రెండ్రోజుల్లో ఇరవై నాలుగు గంటలు కూడా సరిపోవట్లేదు. అన్నట్టు బాదర్డ్ వుమెన్‌కి సహాయం చేసేందుకు నువ్వేమైనా విరాళాలు పోగు చెయ్యగలిగితే మా ఆఫీస్‌కి పంపించు. చాలా మంది ఇండియన్స్‌కి సహాయం కావాలి''.

''నువ్వు వుద్యోగం చేస్తావని ఎప్పుడూ ఇమాజిన్ కూడా చెయ్యలేదు. మామ్''.

''నేను ఇమాజిన్ చేశానేమిటి? మీ నాన్న అంటూండేవారు పిల్లలు కాలేజీలకి వెళ్ళిన తరువాత నీకు బోరెత్తుతుంది, ఏదో ఒక స్కిల్ అలవర్చుకో అని. ఇండియాలో వున్నప్పుడు జ్ఞానోదయమయ్యింది. మా అమ్మమ్మ ఎనభై ఏళ్ళు బతికింది. మా అమ్మ కూడా డెబ్బై ఏళ్లకు పైగానే. అంటే కనీసం వచ్చే ఇరవై ఏళ్ళు ఏమీ పని చెయ్యకుండా వుండడానికి, ఇంకొకళ్ళమీద ఆధారపడి బ్రతకడానికీ నాకు భయం వేసింది. కొద్దో,గొప్పో కంప్యూటర్ గూర్చి తెలియడం వల్ల క్రితం ఏడాది ఇండియాలో వున్నప్పుడు ట్రైనింగ్ తీసుకోవడం ఈజీ అయ్యింది. దానివల్లనే ఇప్పుడీ వుద్యోగం. అయితే నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ అవడం వల్ల ఎక్కువ పే చెయ్యరనుకో. కనీసం హెల్త్ ఇన్స్యూరెన్స్ ఇస్తారు. అంతవరకూ నయం''.

''నీ ఫోన్ వచ్చేసరికి నువ్వింకా ఏ ఫ్రాన్స్ లోనో జెర్మనీ లోనో వుంటావనుకున్నాం''.

''అదృష్టం లేదు. ఆ ట్రిప్పులో వెళ్ళిన వాళ్ళు ఈపాటికి వెనక్కి బయల్దేరబోతూ వుంటారు''.

''డాడీకి కొత్తదేశాలు చూడడం అంటే ఇష్టమా?''

''బాగా ఇష్టం. అయితే మీరు పుట్టకముందు కొత్త వుద్యోగం సెలవులూ, డబ్బూ రెండూ లేవు. మీరు పుట్టిన తరువాత ఇండియా ట్రిప్పులకనీ సెలవులూ, డబ్బూ కూడబెట్టింది. తర్వాత మీ చదువులకీ, పెళ్ళిళ్ళకనీను. ఆయనకెట్లాగో కుదర్లేదని నేనైనా చూద్దామనుకున్నాను. చూస్తాలే, నెల్లోనో, రెణ్ణెల్లలోనో''.

''ఒక్క దానివీ ఎలా ఆ యూరోప్ ట్రిప్పులో వెడతావు మామ్ అనడిగితే ఇక్కడే ముప్ఫై ఏళ్ళకి పైగా వున్నదానిని, ఆ మాత్రం వెళ్ళలేనా అని అన్నావ్. అప్పుడు వూరుకున్నా ఇప్పుడు నీ ఆరోగ్యం చూసిన తరువాత అడుగుతున్నాను. నువ్వెళ్ళే టూర్లో నీతో పాటు నాకుగానీ శాంతికిగానీ తెలిసిన వాళ్ళెవరైనా వున్నారా?''

''టెంపుల్లో నీ చిన్నప్పటినించీ వాలంటీర్ వర్క్ చేస్తూ ఒక అంకుల్ కనిపిస్తూండే వారు గుర్తుందా? ఆయన కూడా వస్తానంటేనే నేను బయల్దేరాను. ఆరోగ్యం ఆగోలేకపోవడాన కాన్సిల్ చెయ్యడం వల్ల నాకైతే ఫుల్ రిఫండ్ ఇచ్చారు గానీ నాకు సహాయం చెయ్యడానికి ఆగిపోయినందుకు ఆయనకు మాత్రం బాగానే వదిలెయ్ డబ్బులు''.

''ఈసారి వెళ్లినప్పుడు మాత్రం నువ్వు ఏ కంట్రీలో వున్నా సరే నాకు ప్రతీ రోజూ ఫోన్ చెయ్యాలి కలెక్ట్ కాల్''.

''అలాగేలేరా. రాత్రికి కూరేం చేసిపెట్టమంటావ్?''

''గుత్తివంకాయ కూరమ్మా. అది నువ్వు చేస్తే తిని చాలా కాలమయ్యింది. క్రిస్టినా ట్రై చేస్తుంది కానీ, నువ్వు చేసినట్టు ఎవ్వరూ చెయ్యలేరు''.

''అయితే ఆ పటేల్ బ్రదర్స్‌కి వెళ్ళి వంకాయలు పట్రా. చేసి పెడతాను. అవి నా కోసం చేసుకోవడం మానేసి చాలా కాలమయ్యింది. నీ బాగ్ రెండో బెడ్రూంలో పెట్టు. ప్రస్తుతం అది స్టోర్రూం లాగా వుంది. ఎంతైనా లంకంత కొంపలోని సామాను టూ బెడ్రూం ఎపార్ట్‌మెంట్లో ఏం సరిపోతుంది? ఈ రాత్రికి నీకు లివింగ్ రూంలోనే పక్క''.

***

''ఏమిటి శాంతీ, చెప్పా పెట్టకుండా వూడిపడ్డావ్. ఒక ఐదు నిముషాలు ఆలస్యమైతే నేను ఇంట్లో వుండేదాన్ని కాదు''.

''నిన్ను చూడాలనిపించింది మమ్మీ''.

''అలా తలుపేసేస్తావేమిటి? కిషనూ, కెవినూ వస్తారు గదా!''

''అదేమిటే, నాలుగు నెల్ల పిల్లాణ్ణి అట్లా వాళ్ళ నాన్న దగ్గర వదిలేసి వచ్చావ్? వాళ్ళిద్దరూ కులాసాయేనా? ఏమైనా కాన్ఫరెన్స్‌కి వచ్చావా?''

''నిన్ను చూడాలనిపించిందని చెప్తే నమ్మవేం?''

''నీ దగ్గర్నుంచి నేను వెనక్కి వచ్చి మూణ్ణెల్లే గదే అయింది? అమ్మను చూడకుండా అంత వుండలేకపోయావా?''

''మనవడు పుట్టి నెల వ్వంగానే నువ్వు వెనక్కు రాగలిగినా నువ్వు మా తోబాటే వుంటే బావుండేది. ఇక్కడ నీకు ఒంటరి తనం తప్పేది''.

''ఎందుకు తల్లీ మీతో వుండడం? మీరేమో పొద్దున్నే వర్క్‌కి వెళ్ళి చీకటి పడ్డాక గానీ రారు. అప్పటిదాకా మాటలు కూడా రాని పసికందుకు డయా ప[illegible] మారుస్తూ, బాటిల్ పాలు ప[illegible] ఇంట్లో కట్టిపడేసిన ట్లు[illegible]లి. ఇంక నాకా ఓపిక లేదు తల్లీ. వాడికీపా[illegible] ట్రైనింగ్ అయిన తరువాత చూద్దాం. ఈ విషయం మీద కిషన్ నిన్నేమైనా అన్నాడా?''

''వాళ్ళమ్మ లాగా నువ్వు కూడా కూతురు దగ్గర వుండి మనవణ్ణి చూసుంటావనుకున్నాడు''.

''దాన్ని గూర్చి మీరేమన్నా పోట్లాడుకుంటే నాకు ఫోన్లో చెప్పచ్చు గదే, ఇట్లా ఢడాల్న వూడిపడడం దేనికి? ఇదేమైనా పక్క వూరా, పాడా?''


''మేమేం పోట్లాడుకోలేదు మమ్మీ. అయినా నువ్వు మాతో కొన్నాళ్ళు, శ్యాంతో కొన్నాళ్ళు వుంటే నీకు ఒంటరితనం తప్పేది''.

''మోనిక నీతో ఏం చెప్పింది?''

''సరోజా సరోజ గారూ, రెడీయేనా?''

''నేను ఇవ్వాళ్ళ రావట్లేదు. శాంతి ఇప్పుడే వచ్చి

''అయినా అవసరం స్వతంత్రేచ్చురా. పెళ్లవ్వగానే మీ నాన్నతో అమెరికా వచ్చి పడ్డాను. నాకు అత్తగారి ఆరడి లేదు. క్రిస్టీనాని కూడా అలాగే గడపనీ. మీ ఇంట్లోనో లేక శాంతి ఇంట్లోనో నేనుంటే ఈ అమ్మ నడిచి తిరగ గలిగినప్పుడు బాత్రూములు క్లీన్ చెయ్యలేదనీ, టైంకి వండి పెట్టలేదనీ విసుక్కునే అవకాశాలొస్తయ్''.




సర్ప్రైజ్ చేసింది''.

''హాయ్ శాంతీ, హౌ ఆర్ కెవిన్ అండ్ కిరణ్?''

''దే ఆర్ఫైన్. థాంక్స్ ఫర్ ఆస్కింగ్''.

''అయితే నేను కూడా ఇవ్వాళ్ళ వెళ్లనులే. ఏమైనా కావాలంటే నేను ఎపార్ట్‌మెంట్‌లోనే వుంటాను. కాల్ చెయ్యండి''.

''డిన్నర్ ఇక్కడే చేద్దాం ముగ్గురమూను. రావు గారు తెలుసుగా శాంతీ? టెంపుల్ లో చూసేదానివి''.

''శాంతితో మాట్లాడుకోవచ్చుగదా, మధ్యలో నేనెందుకు?''

''మరేం ఫర్లేదు. శాంతీ చిన్నపిల్లేం కాదు''.

''ఏం ప్రోగ్రాం కాన్సిల్ చేసుకున్నావ్ మమ్మీ?''

''వాటర్ ఏరోబిక్స్''.

''మీరు మాట్లాడుకుంటూ వుండండి. ఈలోగా నేనో చిన్నపి చూస్కుని ఏడున్నరకల్లా వచ్చేస్తా''.

''వావ్ మమ్మీ! వాట ఛేంజ్!! నిన్ను స్విమ్మింగ్ డ్రస్‌లో నేనిప్పటిదాకా చూడలేదు. కిషన్ వోన్ట్ బిలీవ్ మి''.

''మీ నాన్న కూడా నాతో పాటు నా లైఫ లాంగ్ వుంటారనే అనుకున్నాను. అదీ ఛేంజ్ అయింది కదా. ఎలాగో బతక్కతప్పట్లేదు. అదేదో హెల్తీ గా బతుకుతే అందరికీ ఆనందంగా వుంటుంది. తర్వాత మాట్లాడుకుందాం, ముందు నువ్వు నీళ్ళు పోసుకురా ప్రయాణపు బడలిక తీరుతుంది. ఈ లోపల నీకిష్టమైన కారప్పూస చేస్తాను. నీ బట్టలు ఆ సెకండ్ బెడ్రూం లో పెట్టు. లేకపోతే నూనె వాసన కొడతయ్''.

***

''అబ్బ మంచి డిన్నర్ తిని చాలా కాలమైంది మమ్మీ. ఐ రియల్లీ మీస్ యూ''.

''మెడికల్ రెసిడెన్సీయే చేస్తావా, పిల్లాణ్ణే చూస్తావా, లేక వంటే చేస్తావా? అయినా నేనెప్పుడు గుర్తుకు వస్తానో గెస్ చెయ్యనా? నువ్వు హాస్పిటల్ నించీ ఇంటికి వస్తూ బేబీ సిటర్ దగ్గర కెవిన్ని పికప్ చేసుకున్న తరువాత ఇంట్లో వంట చెయ్యడానికీ, ఏడుస్తుంటే కెవిన్ని సముదాయిండానికీ సతమతమవుతున్నప్పుడు అవునా?''

''అదేమిటి మమ్మీ, అట్లా అంటావు? ఐ రిమెంబర్ యూ ఆల్ దట్టైం''.

''నిజంగా? నేను నీకు అమ్మనే, మర్చిపోకు. అమ్మ గుర్తుకు రావడం తగ్గిపోవడం నువ్వు మిడిల్ స్కూల్ లో జేరే ముందరే మొదలయ్యింది. కిషన్ని కలిసిన తర్వాత పెళ్ళికి పర్మిషన్ కోసం మాత్రం అమ్మ కావాల్సి వచ్చింది. నువ్వు నా పర్మిషన్ తీసుకున్నందుకు మాత్రం నాకు సంతోషమే. అయినా శ్యాం నీకంటేముందు ఓ అమెరికన్‌ని పెళ్ళి చేసుకోవడంతో నీకు మేం వద్దంటామన్న భయమేం లేదు. మా అమ్మ చెప్పేది బాధల్లో వున్నప్పుడు మాత్రం అమ్మ గుర్తుకు వస్తుందని. ఇప్పుడింతకీ నీ బాధేంటి, చెప్పు. ఎందుకింత హఠాత్తుగా బయల్దేరి వచ్చావ్?''

''నాకు బాధలేం లేవు మమ్మీ. నీ గురించే నాకు భయం. ఐ వర్రీ అబౌట్ యూ''.

''నీకు అంత భయం కలిగించేంత పని నేనేం చేశానే? ఇంతకీ నీకు మోనిక ఏం చెప్పింది.''

''దట్ హి అండ్ యు ఆర్ ప్లానింగ్ టు బయ్ ఎ హౌస్?''

''కొన్న తరువాత చెప్దామనుకున్నాను. మోనిక నీ స్నేహితులని తెల్సినా కూడా పోస్లే తెలిసిన రియాల్టర్‌కే బిజినెస్ ఇద్దాం అనుకున్నా. కొని సర్ప్రైజ్ చేద్దామనుకుంటే కొనకుండానే నాకా ఛాన్స్ లేకుండా చేసింది''.

''ఇప్పుడు వర్రీ అవుతున్నాను మమ్మీ. ఆ ఇల్లు డీడ్ నీ పేరు మీదే వుంటుందా?''

''నా పేరు మీదే కొందామనుంటున్నాను ఏం?''

''ఇంకెవరి పేరూ ఆ డీడ్ మీద వుండదా?''

''ఆలోచిస్తున్నాను. రావుగారి సలహా మీద లాయర్ని సంప్రదిస్తున్నాను''.

''మమ్మీ యూ నో, దేర్ ఆర్ ఎ లాట్ ఆఫ్ మెన్ హూ విల్ ఫ్రెండ్ లోన్లీ అండ్ రిచ్ లేడీస్, ట్రాన్స్ఫర్ ప్రాపర్టీ అండ్ బాంక్ అకౌంట్స్ ఇంటూ దెయిర్ నేమ్స్ అండ్ లేటర్ కిక్ దెమ్ అవుట్? నువ్వు మాతో చెప్పకుండా ఏ పేపర్ మీదా సంతకం చెయ్యకు''.

''రేపు ఎవరన్నా వచ్చి వాళ్ళు రావు గారి పిల్లలమని చెప్పి, నాన్న సంపాదించిన ఆస్తిలో వాటా తీసుకెళ్ళడం మా కిష్టం లేదు మమ్మీ''.

''నువ్వూ, శ్యాం ఈ విషయం గూర్చి మాట్లాడుకున్నారన్నమాట. మరి వాడు రాలేదేం?''

''ఉత్త ఆస్తి విషయమైతే వాడే వాచ్చే వాడు. కాకపోయినందువల్లే ముందు నేను నీతో మాట్లాడుతున్నాను''.

''నా మాట వినకుండా మీ నాన్న నిన్ను వేరే స్టేట్‌లో కాలేజీకి పంపిస్తే నువ్వు ఇమ్మెచ్యూర్ అనీ, ఏ తప్పు చేస్తావోననీ ఎంత భయపడ్డానో తెలుసా? నువ్వు ఇంకో అమ్మాయితో రూం షేర్ చేసుకుంటున్నాని చెప్పి కిషన్‌తో కలిసి ఒకే రూంలో వున్నావని తెలిసిన తరువాత మీ నాన్నతో చెప్పకుండా వుండడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది మీ నాన్నది అసలే దూకుడు వ్యవహారం కదా! మెడిసిన్ చదువుతున్నావ్ కదా! నీ జాగ్రత్తలు నువ్వు తీసుకునేలా చెయ్యమని దేవుణ్ణి ప్రార్థించాను.''

''మమ్మీ ఐ వజ్ యంగ్ అండ్ ఇమ్మెచ్యూర్. యూ ఆర్ మెచ్యూర్ బట్ వల్నెరబుల్''.

''అయితే ఏం చెయ్యమంటావే? మా తాతయ్య పోయిన తరువాత ఇరవయ్యేళ్ళ పాటు మా అమ్మమ్మ వాళ్ళ కొడుకుల దగ్గరవుంది. మా నాన్న పోయిన తరువాత మా అమ్మ మీ మేనమామ దగ్గరుంది. వాళ్ళట్లా వుండగలిగారంటే వాళ్లకి రోజంతా మాట్లాడుకోవడానికైనా, పోట్లాడుకోవడానికైనా కొడుకులూ, కూతుర్లూ ఒకే ఇంట్లో వున్నారు – ఆ కాలంలో ఆడవాళ్ళెవరూ ఉద్యోగాలు చెయ్యలేదు కనుక. నేను మీ దగ్గరకొచ్చినా మీరు రోజంతా ఇంట్లో వుండరు కదవే.''

''ఆర్ యూ గోయింగ్ టూ మారీ హిమ్?''

''హి ఈజ్ జస్ట్ ఎ కంపానీయన్.''

''మరి కంపానియన్‌షిప్ కే అయితే ఇంకొక లేడీని చూసుకోవచ్చుగదా మమ్మీ.''

''బావుందే, ఇంకో లేడీ అయితే, బయట స్నో పడితే నేను ఆవిడా కలిసి షావల్ చేసుకోవాలి. కార్ రిపెయిర్ చేయించాలంటే ఆ మెకానిక్ మా యిద్దర్నీ ఒకే రకంగా మోసం చేస్తాడు ఇద్దరం ఆడవాళ్ళమేగా? పైగా తెల్లవాళ్ళలో గానీ. నల్లవాళ్ళలో గానీ నిచ్చెనెక్కి ఇంటిబయట క్రిస్మస్ లైట్లు వెలిగించే ఆడవాళ్ళని చూశావా?''

''ఇట్స్ నాట్ ఫన్నీ మమ్మీ. ఇఫ్ ఇటీజ్ జస్ట్ కంపానియన్ షిప్, వై డోంట్ యూస్టే ఇన్ దిస్ ఎపార్ట్‌మెంట్ అండ్ లెట్ హింస్టే నెక్స్ట్ డోర్?''

''ఐ డోంట్ అండర్‌స్టాండ్ యువర్ అబ్జెక్షన్ శాంతీ. వాట్ ఈజ్ బాదరింగ్ యు?''

''మమ్మీ, దిసీజ్ నాట్ సంథింగ్ దట్స్ ఈజీ ఫర్ శ్యాం ఆర్ ఈ టు ఎక్స్ ప్లెయిన్ టు అవర్ కిడ్స్ – దిస్ లివింగ్ టుగెదర్ బిజినెస్''.

''వై నాట్? స్టెప్ డాడ్స్‌ని పిల్లలకి ఈ దేశంలో చాలా ఈజీగానే ఇంట్రడ్యూస్ చేస్తారు గదే వాళ్ల తల్లులు? పైగా నువ్వూ, వాడూ చిన్న పిల్లలేం కాదు''.

''ఐ కాంట్ ఇమాజిన్ యూ విత్ హిమ్ మమ్మీ.''

''నువ్వెందుకే ఏడుస్తావ్? మీ నాన్న పోయినదగ్గర్నుంచీ మూడేళ్ళు ఏడుస్తూనే గడిపాను. అయినా ఆరోగ్యంగానే వున్నాను. యూరోప్ ట్రిప్పుకెళ్ళి వచ్చిన తరువాత కొంచెం ప్రశాంతత లభించింది. ఇంకో రెండేళ్ళు గడిచింది. నేను బతక్క తప్పదని తెలిసింది. డిడ్ ఐ ఇమాజిన్ ఐ విల్ ఫేస్ దిస్ సిట్యుయేషన్? నో! మీ పెళ్ళిళ్ళయిన తరువాత మీరు మీ పిల్లలతో మా యింటికి థాంక్స్ గివింగ్‌కనీ, క్రిస్మస్‌కనీ వస్తారని నేను, మీ నాన్న కలలు కన్నాం. ఈ ఎపార్ట్‌మెంట్‌కి ఒక్క మనిషి గెస్ట్‌గా వచ్చినా లివింగ్ రూంలో పడుకోవాల్సిందే. అలాంటప్పుడు నువ్వూ, శ్యాం ఫామిలీల్తో సహా వస్తే వుండడానికి చోటు కావాలి కదా? అందుకే టవున్ హవుస్ కొంటున్నాను. మీ నాన్న కలనీ, నా కోరికనీ నిజం చెయ్యండి''.

''వుడ్ యూ ఎట్ లీస్ట్ హాంగ్ డాడ్స్ ఫోటో ఇన్ ద లివింగ్ రూం?''

''ఐ డోంట్ నో''.

***

''పోనీ ఇల్లు కొనడాన్ని ఒక ఏడాదిపాటు పోస్ట్‌ఫోన్ చెయ్యకూడదూ?''

''కుదర్దు. నా చిన్నారి మనవణ్ణి నా యింట్లో ఈ ఏడాదే చూసుకోవాలి''.

''పోనీ ఇల్లు కొన్న తర్వాత అందులో కొంత కాలం నువ్వే వుండు సరోజా. తర్వాత కొన్నాళ్ళకి నేను వాస్తాను''.

''అందువల్ల లాభమేమిటండీ?''

''ఈ లివింగ్ టుగెదర్ గూర్చి అపోహలూ, అపార్థాలూ తగ్గుతాయి''.

''ఎవరికి?''

''ఈ చుట్టుపక్కల వాళ్లకే, నీ పిల్లలకీను''.

''చుట్టు పక్కల వాళ్ళు అనుకునేవి అనువుంటూనే వున్నారు. ఇండియాలో అయితే బాధ పడాలి కానీ ఇక్కడ ఆ అవసరం లేదుగా? మన తరం వాళ్ళు అదృష్టం వుంటే వాళ్ళ పిల్లలతో వుంటున్నారు బేబీ సిటింగ్ చేస్తూ. వాళ్ళకి మన బాధలు తెలుసుననే నా నమ్మకం. ఒకప్పుడు ఇండియా నించీ అనేక దేశాలకి వలస పోయారు కదా, వాళ్ళకి కూడా నా పరిస్థితి ఎదురయ్యిందా?''

''పాత కాలంలో జాత్యంతర వివాహాలాల్ని ఒప్పుకునే వాళ్ళు కాదు. సౌత్ ఆఫ్రికాలో ఇండియన్లు ఇండియన్లుగానే జీవితాలు గడిపారు. గాంధీ ముందు కాలం నించీ దాదాపు ఇరవయ్యో శతాబ్దం చివరిదాకా. అందుకని కుటుంబ వ్యవస్థ ఇండియాలోనూ, సౌత్ ఆఫ్రికాలోని ఇండియన్లలోనూ ఒకేలా వుండేది. యూదులు కూడా ఏదేశానికి వలసపోయినా అక్కడ వాళ్ళ స్వంత పద్ధతుల్ని, ఆచారాల్ని పాటించడం మానలేదు. అమెరికానే ఒక ప్రత్యేక దేశం. మన తరం ఇక్కడకు వచ్చిన నప్పటి నించీ ఇప్పటిదాకా జాత్యంతర వివాహాలు బాగా పెరిగాయి. పెళ్లి అనేది వాళ్ళ స్వంత హక్కని మీ పిల్లలే ప్రకటించారు. అందుకని ఒకప్పుడు వలస పోయిన వాళ్ళు కొన్ని తరాల తరువాత ఎదుర్కొన్న సమస్యలన్నీ ఇప్పుడిక్కడ ఒకే తరంలో ఎదురవుతున్నయ్.''

''ఒక వేళ తను ముందు పోతేనేం చేస్తానని అడుగుతూండేవారాయన. నేనే ఆ సంభాషణని కొనసాగించేదాన్ని కాదు.''

''పోనీ ఆయన ఫోటోని శాంతి అన్నట్టుగా లివింగ్ రూంలో గోడకి తగిలించవచ్చుగా?''

''ఫోటోని గోడకు తగిలించకపోతే గుండెలో వుండరేంటి? ఇంట్లో తొబుట్టువు కాని మగవాడు వున్నప్పుడు సంబంధీకుడు కానీ వేరే మగవాడి ఫోటో ఎవరి ఇంట్లోనైనా చూశారా? ఒకే ఇంట్లో మీరూ, నేనూ వుండడానికి మానసికంగా రెండేళ్ళ నించీ తయారవుతున్నాను.''

''నాకు స్త్రీ విముఖత అని, అందుకనే యిప్పటిదాకా పెళ్లి చేసుకోకపోవడమే కాక ఏ స్త్రీని నేను ఆ దృష్టితో తాకననీ శాంతికి ఎందుకు చెప్పలేదు?''

''నలభై ఏళ్ళ పాటు గుప్తంగా దాచిన విషయం ఇప్పుడు నా వల్ల బయట పడడం యిష్టం లేకపోవడం వల్ల. ఒకవేళ అలా బయట పెడితే, నా పిల్లలైనా సరే నా మీద చూపించే సానుభూతిని సహించలేనన్న నమ్మకం వల్ల''.

''మగాడి పొందు లేకుండా, నాతో కలిసి జీవించడం వల్ల నీకు లభించేదేమిటి?''


''ఏడవాలనుకున్నప్పుడు తలకాయ ఆనించడానికి ఒక బుజం. తప్పో, ఒప్పో, చిన్నప్పటి నించీ ఒకే భర్తతో జీవితం అని నామనసులో నాటుకుపోయింది. ఇప్పుడు అలాగే శేషజీవితం గడపడానికి అవకాశం దొరికింది. ఐ యామ్‌స్టిల్ ఏన్ ఇండియన్.''

★

## శృంగార లలనామణి

నిన్న మొన్నటివరకూ ఆటలో కన్నా మిన్నగా తన శరీర అందాలతో ఓలలాడించిన రష్యా బ్యూటీ అన్నాకూర్నికోవాకు ఇప్పుడు రష్యానుంచే పోటీ వచ్చినట్టయింది. టెన్నిస్‌లో ప్రస్తుతం మూడో ర్యాంక్‌లో కొనసాగుతోన్న షరపోవా సెక్సియెస్ట్ వుమెన్స్‌లో జాబితాలో 8వ స్థానం సంపాదించింది. పాతికేళ్ళ ఈ సుందరి హైటుతో పాటు నాజూకు నడుము, పసిడివన్నె కురులు, కైపెక్కించే కళ్లు వెరసి సుందరాంగిని శృంగార వనితను చేసేశాయి. అందులోనూ ఇటీవల ఓ బీచ్‌లో ఫొటోగ్రాఫర్లకు పోజులిచ్చి యూత్‌ను మరింతగా తనవైపు తిప్పుకోగలిగింది. అర్ధనగ్న శృంగార పోజులు ఆమెకు ఇప్పుడు మంచి క్రేజీని సంపాదించి పెట్టాయి. ఏదైతేనేం ఇప్పుడు టెన్నిస్ తారామణి బిరుదునుంచి శృంగార లలనామణి అని కూడా పేరు సంపాదించుకుంది!






# చంద్రుద్వయం

వాళ్ళిద్దరూ ముగ్గురయ్యారని తెలిసి
అనుకోని అతిథిగా ఆ ఇంట అడుగుపెట్టాను
నిశ్శబ్ద నేపథ్యంలో యక్షగానం వినిపించింది
వాగ్గేయకారులకూ
గంధర్వులకూ అంతుపట్టని స్వేచ్ఛాగానం
గానాన్ని జీర్ణించిన గాలి
గదిగదికి వ్యాపించింది
రిక్కించిన నా చెవులు
విప్పారిన నేత్రాలు శ్రమించాయి
గానం దిశను గుర్తించాయి!
ఉయ్యాల్లో రెండు పాదాలు
ఊలు దారానికి కట్టిన గులాబీల్లా
కదలాడుతున్నాయి
లయబద్ధంగా కదిలే పాదాలూ
ముకుళిత హస్తాల్లా స్వాగతిస్తాయని తెలియదు
పాప ముఖంలోకి ముఖంపెట్టి చూశాను
మబ్బువీడిన చందమామలా వుంది
పరకాయప్రవేశం చేసి పసికందునై
నవ్విన నా ప్రతి నవ్వుకూ
నవ్వును జతకలుపుతూ వుంది
నవ్వుకు కారణాలు లేవు
అర్థాలు అంతకంటే లేవు

చేతివేళ్ళు చిగురుటాకుల్లా కదలాడుతూ
నా పెదాల్ని ముద్దాడుతున్నాయి
బిడ్డ బోసినవ్వులోంచి
పాల సముద్రం పొంగుతూంది
కళ్ళల్లో శరత్ మేఘాలు కదలాడుతున్నాయి
పాపను వొళ్ళోకి తీసుకుంటే
దూది పింజలా తేలిపోతూంది
ఒళ్ళు అప్పుడే తీసిన వెన్నముద్దలా వుంది
పుట్టినపుడు పోయినపుడు
బట్ట వెంటరాదని వేదాంతం చెబుతూంది
పాపను ఉయ్యాల్లో వదిలి త్రిమూర్తులు
గోడపై గాఢ తపస్సులో నిమగ్నులు!
ఇప్పుడు ఆ ఇంటికి
ఇద్దరు చంద్రుళ్ళు
ఇంటి కప్పుపై ఒకరు
ఇంట్లో ఒకరు!

– అడిగోపుల వెంకటరత్నమ్